# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :274 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 03-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఓటు నమోదుకు 5న చివరి అవకాశం

హైదరాబాద్,సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి మరో మూడు రోజులే గడువు మిగిలింది. జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటుహక్కు లేనివారు తమ ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 5వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవడానికి ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణలో దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం లభించనున్నది. ఓటరు చిరునామా మార్పు, వివరాలను సరిచేసుకోవడం, చనిపోయిన వారు, నివాసం మారిన వారి ఓట్లను తొలగించేందుకు వెసులుబాటు ఉన్న ది. అందిన దరఖాస్తులపై ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 22 వరకు విచారణ చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది. ఆఫ్‌లైన్ ద్వారా తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని పేర్కొన్నది.

## నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్ష ఫీజు గడువు



హైదరాబాద్,జనవరి2: తెలంగాణలో ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజు గడువు జనవరి 3తో ముగియనుంది. ఆలస్య రుసుము రూ.2,500తో ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంది. ఇప్పటివరకు ఫీజు చెల్లించని విద్యార్థులు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కొన్ని కోర్సుల్లో కలిపి 10.59 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఫీజు చెల్లింపు గడువు ముగిసేనాటికి 9.77 లక్షల మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. ఇంకా 82 వేల మంది విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో మరోసారి ఫీజు చెల్లించేందుకు ఇంటర్ బోర్డు అవకాశం ఇచ్చింది. ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులు రూ. 500 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ గ్రూపుల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం అదనంగా రూ. 210 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ. 710 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 10,59,233 మంది విద్యార్థులు వివిధ కాలేజీల్లో అడ్మిషన్లను పొందారు. వీరిలో 8,99,041 మంది విద్యార్థులు నిర్ణీత గడువులోపే పరీక్ష ఫీజులు చెల్లించారు. మరో 61,005 మంది విద్యార్థులు రూ.100 ఫైన్‌తో, 8,638 మంది విద్యార్థులు రూ.500ల ౹÷న్‌తో, 5,212 మంది విద్యార్థులు రూ.1000౹÷న్‌తో, 3,144 మంది విద్యార్థులు రూ.2000౹÷న్‌తో చెల్లించారు. ఇప్పటి వరకు మొత్తంగా 9,77,040 మంది విద్యార్థులు మార్చి -2024 పరీక్ష ఫీజులను చెల్లించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూలును ఇంటర్ బోర్డు డిసెంబరు 28న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 17న ఎథిక్స్ / హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, ఫిబ్రవరి 19న ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ పరీక్షలతోపాటు, ఒకేషనల్ పరీక్షలు కూడా ఫిబ్రవరి 28న ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి. ఇదిలావుంటే తెలంగాణలో ఇంటర్ పరీక్షా కేంద్రాల సంఖ్య ఈ ఏడాది పెరిగింది. ప్రస్తుత కేంద్రాలకు అదనంగా మరో 32 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా పరీక్షాకేంద్రాలను పెంచాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య గతేడాదితో పోల్చితే ఈసారి 30 వేలు అదనంగా పెరిగింది. గతేడాది ఇంటర్ పరీక్షలకు 1,480 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 1,512 పరీక్షాకేంద్రాలను సిద్ధం చేయనున్నారు. ఈ ఏడాది మొత్తం 10,59,233 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫస్టియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 11 వరకు, ఇంటర్ సెకండియర్ ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకు జరుగనున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 1నుంచి 15 వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది తొలిసారిగా ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌ను నిర్వహించనున్నారు. ఈ ప్రాక్టికల్స్‌ను ఫిబ్రవరి 16న నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ థియరీ పరీక్షకు 80 మార్కులకు ఉ ఒడనుండగా.. ప్రాక్టికల్ పరీక్షకు 20 మార్కులు ఉండనున్నాయి.

## ఈనెల 6వరకు ప్రజాపాలన..పొంగులేటి

హైదరాబాద్,ఈనెల 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రమాణం చేసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు పూనుకున్నామని చెప్పారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే రెండు హామీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ప్రజల ఆరోగ్య సంబంధమైన ఆసుపత్రి ఖర్చులను రూ.10లక్షలకు పెంచామని తెలిపారు. ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని గ్రామాల్లోకి పాలనను తెచ్చామని పొంగులేటి అన్నారు.గత ఐదేళ్లుగా స్వరాష్ట్రంలో ప్రజల కలలు కల్లలయ్యాయని, 6 71 లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణ నెత్తిన పెట్టారని శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అప్పులు తప్పుకాకపోయినా సరియైన రీతిలో ఆ నిధులను సద్వినియోగం చేయలేదని అన్నారు. కేవలం రాచ ఠీవి అనుభవించేందుకే తెలంగాణను వాడుకున్నారని పొంగులేటి కేసీఆర్ పాలనపై విమర్శలు గుప్పించారు. విలాసాలు, భోగాలు అనుభవించి ప్రజల సమస్యలను పక్కన పెట్టారని, కాంగ్రెస్ హయాంలో ప్రజల కష్ట, సుఖాలలో పాలుపంచుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణకు సమకూర్చిన ఆస్తులు ప్రగతి భవన్, కూల్చికట్టిన సెక్రటేరియట్లు మాత్రమేనని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకోసం చిత్తశుద్ధితో పనిచేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులం కృషి చేస్తున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. కిందిస్థాయిలో ఉన్నటువంటి పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం తాపత్రయం అన్నారు. ప్రజాపాలనలో ప్రజలు ఇచ్చే ప్రతి అప్లికేషన్ కంప్యూటరైజ్ చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలు కోరిన కోర్కెలన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు.

ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు.. పొంగులేటి




%అక్రమాలకు పాల్పడితే ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పై క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మద్దులపల్లి మార్కెట్ గత ప్రభుత్వంలో మొదలెట్టారన్నారు. గతంలో ఇక్కడ ఉన్న మట్టి కొండలను కరగతీసి సొమ్ము చేసుకున్నారని ప్రజలు చెప్తున్నారన్నారు. తప్పకుండా మార్కెట్ లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నామన్నారు. బాధ్యులైన ఎవరినీ వదిలిపెట్టేది లేదన్నారు.ప్రజల రూపాయి ఎక్కడా దుర్వినియోగం కానివ్వమన్నారు. భూముల భోజ్యంపై అనేక దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటన్నింటినీ విచారిస్తున్నామన్నారు. ఇటీవలే ఓ కార్పొరేటర్ అడ్డగోలు వ్యవహారం చేశాడన్నారు. దానిపై కలెక్టర్ విచారణ చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని, ప్రత్యేక విభాగం పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## చాపకిందనీరులా విస్తరిస్తోన్న జేఎన్.1 వేరియంట్.. 263కి చేరిన కేసులు



న్యూఢిల్లీ,భారత్‌లో సబ్‌క్ వేరియంట్ జేఎన్.1 (JN.1) చాపకిందనీరులా విస్తరిస్తోంది. దేశంలో ఈ తరహా కేసులు తాజాగా 200 దాటాయి. దాదాపు జేఎన్.1 కేసులు 263కు ఇప్పటి వరకు చేరినట్లు ఇండియన్ సార్స్ కోవ్ 2 జెనోమిక్స్ కన్సార్టియం మంగళవారం. పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్త వేరియంట్ విస్తరించిందని.ఇక ఈ తరహా కేసులు కేరళలోనే అత్యధికంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో ఏకంగా 133 జేఎన్.1 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గోవాలో 51, గుజరాత్‌లో 34, ఢిల్లీలో 16, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 9, రాజస్థాన్‌లో 5, తమిళనాడులో 4, తెలంగాణలో 2, ఒడిశాలో 1 కేసు నమోదైంది. మొత్తం కేసుల్లో 239 కేసులు డిసెంబర్‌లో వెలుగు చూడగా.. 24 కేసులు నవంబర్ నెలలో బయటపడినట్లు ఇన్సాకాగ్ వివరించింది.మరోవైపు %దూ% 2.86 రకానికి చెందిన ఈ జేఎన్.1 ఉపరకాన్ని ప్రత్యేకమైన 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గీకరించిన విషయం తెలిసిందే. ముప్పు తక్కువని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశంలో ఈ తరహా కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రజలు భయపడాల్సిన అసవరం లేదని కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

దేశంలో 4,565కి పెరిగిన క్రియాశీల కేసులు..

ఇదిలా ఉండగా.. భారత్‌లో వైరస్‌లు (కరోనావైరస్) వ్యాప్తి చెందుతోంది. గత 24 గంటల వ్యవధిలో 573 జ్వరం కేసులు బయటపడినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ. తాజా కేసులతో కలిపి దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 4,565కి పెరిగింది. ఇక నిన్న ఒక్కరోజే రెండు మరణాలు నమోదయ్యాయి. హర్యాణాలో ఒకరు, కర్ణాటకలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటి వరకూ కోవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,366కి పెరిగింది. కోవిడ్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,44,76,550గా ఉంది.

## ముహూర్తం ఫిక్స్?! ఎల్లుండి కాంగ్రెస్‌లోకి షర్మిల

అమరావతి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, ఏపీ సీఎం జగన్ సోదరి షర్మిల ఈ నెల 4న కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు కచ్చితమైన సమాచారం అందుతోంది. ఈ నెల 4వ తేదీన వైఎస్ షర్మిల ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం. అదే రోజు వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్. ఆమెతో పాటు సుమారు మరో 40 మంది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది.తెలంగాణలో ఈమధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. ఆ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. మంగళవారం ఉదయం షర్మిల తన పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో వైసిపీ విలీనంపై చర్చించారు. విలీనానికి అందరూ మద్దతు ప్రకటించడంతో ఆమె రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు.. కాంగ్రెస్ పెద్దలను ఆమె కలువనున్నారు.. అక్కడే విలీన ప్రకటన చేయనున్నారు కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై షర్మిల మాట్లాడుతూ కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు.అందుకనే ఆయన మళ్లీ అధికారంలోకి రాకూడదని కోరుకున్నట్టు తెలిపారు. తాను పోటీ చేస్తే 55 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పై ప్రభావం చూపుతుందని, అదే జరిగితే తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించినట్టు తెలిపారు. కాగా, షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారన్న వార్త ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో హీట్ పెంచింది. కాగా, కాంగ్రెస్ లో షర్మిల చేరిన వెంటనే ఎపి కాంగ్రెస్ పగ్గాలు అధిష్టానం అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి..



ఇడుపులపాయకు టూర్?

వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కుటుంబ సమేతంగా కడప జిల్లాలోని ఇడుపులపాయకు వెళ్లారు. ఇడుపులపాయలో ఉన్న తన తండ్రి వైఎస్సార్? ఘాట్?ను దర్శించుకున్నారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహం సందర్భంగా శుభలేఖలను తండ్రి సమాధి వద్ద ఉంచి ప్రార్థన చేశారు. అదేవిధంగా అట్లూరి ప్రియతో షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహం జరగనుంది. ఈ నెల 18న నిశ్చితార్థ వేడుక ఉంటుందని ఫిబ్రవరి 17న వివాహ వేడుక జరగనుంది ఈ నేపథ్యంలో కాబోయే వధూవరులు, కుటుంబ సభ్యులతో కలిసి షర్మిల ఇడుపులపాయకు వెళ్లారు. వివాహ ఆహ్వాన తొలి పత్రికను తన తండ్రి సమాధి వద్ద ఉంచి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. మరోవైపు, అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన రాజారెడ్డి, ప్రియ చాలా కాలంగా ప్రేమలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరి ప్రేమను ఇరు కుటుంబాల పెద్దలు అంగీకరించారు. ఇరు కుటుంబాల అంగీకారంతో వీరి వివాహం జరుగుతోంది.

## రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన జగన్



విశాఖపట్టణం, జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అందుకే 14 నెలలు జగన్‌ని జైల్లో పెట్టారన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే సాగిందన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడి ఎపిని ముందుకు తీసుకుని పోతే..దానిని ఇప్పుడు జగన్ తన ఐదేళ్ల పాలనలో పూర్తిగా నష్టపరిచారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర ఏళ్లలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. ఎన్నో అడుగులు పడ్డ ఎపిని జగన్ 20 ఏళ్ల వెనక్కి తీసుకుని వెళ్లారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా జగన్ అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక కేవలం కొన్ని మాత్రమే నెరవేర్చారు. అంటే.. 15 శాతం అమలు చేసి 85 శాతం ఫెయిల్ అయ్యారు. కానీ 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ ప్రతి సభలోనూ సీఎం జగన్ అబద్ధాలు చెబుతున్నారని అంటూ మాజీ మంత్రి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశారన్నారు. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారన్నారు. రాజధానిని విధ్వంసం చేశారని విమర్శించారు. పోలవరాన్ని రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ. 1.14 లక్షల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారని ధ్వజమెత్తారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణకన్నా అదనంగా రూ.1000 పెంచతానన్న హామీపై జగన్ మడమతిప్పారన్నారు. మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానన్న హామీకి విరుద్ధంగా.. మద్యంపై ఆదాయాన్ని 15 ఏళ్లపాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి గండికొట్టి రూ.64 వేల కోట్ల భారాన్ని రాష్ట్రప్రజలపై మోపారన్నారు. సీపీఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్యనిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు అడ్డుకట్ట వంటి అనేక హామీలపై జగన్ మాట తప్పారన్నారు. అయినా, తాను 99.5 శాతం హామీలు అమలు చేశానంటూ అబద్ధాలు చెప్పడం ఆయనకే చెల్లిందని అయ్యన్నపాత్రుడు విమర్శించారు. 'చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలను సొంత కాళ్లపై నిలబెట్టేలా చేశాయి. జగన్ సంక్షేమ పథకాలు పేదలను నిరుపేదలుగా చేసి ఓటు యంత్రాలుగా మార్చి ఆయనపై ఆధారపడే బిచ్చగాళ్లుగా చేశాయని విమర్శించారు.

### సింగరేణి సిఎండి శ్రీధర్ బదిలీ

హైదరాబాద్, సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ బదిలీ అయ్యారు. ఆయనను బదిలీ చేస్తూ.. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆయన స్థానంలో సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ ఎన్.బలరామ్‌కు సీఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించింది.సింగరేణి సీఎండీగా 2015, జనవరి 1న శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. దీంతో సంస్థ చరిత్రలో 9 ఏండ్లపాటు సుదీర్ఘంగా ఆ పదవిలో కొనసాగిన వ్యక్తిగా రికార్డుల్లో నిలిచారు. అయితే ఒకే వ్యక్తిని ఎక్కువ కాలంపాటు ఎండీగా కొనసాగించడంపై పలు విమర్శలు వచ్చాయి. కెసిఆర్ హయాంలో సింగరేణి విషయంలో శ్రీధర్ ను కొనసాగించడాన్ని పలు పార్టీలతో పాటు, కార్మిక సంఘాలు కూడా

## జగన్ పాలనలో అన్ని వర్గాల్లో ఆందోళన

విజయవాడ,జనవరి2 రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారని, ఎన్నికల హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ, మునిసిపల్ కార్మికులు సమ్మె చేపట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమానికి సీపీఐ మద్దతు తెలుపుతుందని చెప్పారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించనందు వలన వాళ్ళు సమ్మెకు వెళ్లారన్నారు. ఇప్పటి వరకు చేసిన అప్పులతో పోల్చితే కార్మికులకు ఇవ్వాల్సింది చాలా స్వల్పమని అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోందని, బైజుస్ కంపెనీ మనీ లాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోందని, అటువంటి కంపెనీతో జగన్ ప్రభుత్వం ఎలా ఒప్పందం చేసుకుంటుందని రామకృష్ణ ప్రశ్నించారు. ప్రభుత్వం లాలూచితోనే బహిరంగంగా దోచుకుంటున్నారని, బైజుస్ సెంటర్ల వద్ద సీపీఐ నిరసన చేపడతాం, బైజుస్‌ని ప్రభుత్వం కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రభుత్వ అవినీతిపై లేఖ రాసి మూడు నెలలు అయిందని, ఇంత వరకు స్పందన లేదని.. బీజేపీ, వైసీపీకి లింకు ఉంది కాబట్టే నేటి వరకు ఆ లేఖపై కేంద్రం స్పందించలేదని విమర్శించారు. వైసీపీకు ఉన్నదంతా కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ అని, నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని రామకృష్ణ పిలుపిచ్చారు. ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మరణించిన అగ్రిగోల్డ్ బాధితులకు



పరిహారం పువ్వుల్లో పెట్టి ఇస్తానని, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బాధితులకు న్యాయం చేస్తానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. ఆ హామీ వైసీపీ ప్రభుత్వానికి గుర్తుందా లేదా? అని ప్రశ్నించారు. ఏ వేదిక మీద హామీ ఇచ్చారో ఆ వేదికపై బుధవారం నుంచి 30 గంటలపాటు నిరసన దీక్ష చేపడుతామని అన్నారు. 3,4 తేదీల్లో జరిగే నిరసన దీక్షకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతారని ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# కొలువుల భర్తీ...

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు 2024 ఏడాదంతా పరీక్షలు జరిగే అవకాశం ఉంది. గ్రూప్-1, గ్రూప్-2, ఉ పాధ్యాయ నియామక ప రీక్షలు సహా వివిధ ఉద్యోగ నియామక పరీక్షలు జరుగనున్నాయి. గత ఏడాది పేపర్ లీకేజీలతో రద్దయిన పరీక్షలు, వాయిదా పరీక్షలతో పాటు పలు కొత్త నోటికేషన్లతో పాటు పరీక్షలు ఈ సంవత్సరంలో జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్త చైర్మన్ ఎప్పుడొస్తారు.. ఎవరొస్తారనేది ఉద్యోగార్థుల్లో చర్చనీయాంశంగా మారింది. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా కొనసాగిన చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సభ్యులు కా రం రవీందర్‌రెడ్డి, ఆర్.సత్యనారాయణ, లింగారెడ్డిలు తమ రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌కు పంపించా రు. అయితే గవర్నర్ ఇప్పటివరకు ఆ రాజీనామాలకు ఆమోదం తెలుపలేదు. టిఎస్‌పిఎస్‌సికి కొత్త చైర్మన్ నియామకం తర్వాత పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, కొత్త నోటిఫికేషన్ల విడుదల ఉ ంటాయని ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిం దే. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పేర్కొన్న విధంగా డిసెంబర్ 9వ తేదీలోపు ఏడాదిలో గా 2 లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని సిఎం నిరుద్యోగులకు భరోసా ఇచ్చారు. అదే సమయంలో జనవరి 6,7 తేదీలలో జ రగాల్సిన గ్రూప్2 పరీక్షలను కమిషన్ వా యిదా వేసింది. ఈ క్రమంలో కొత్త చైర్మన్ ఎప్పుడొస్తారు..? పరీక్షల తేదీలు, నోటిఫికేషన్లను ఎప్పుడు ప్రకటిస్తారని నిరుద్యోగు లు ఆశగా ఎదురుచూస్తున్నారు. రాజీనామాల ఆమోదంలో న్యాయనిపుణుల సలహా గవర్నర్ కోరినట్లు సమాచారం. రాజీనామాల అంశాన్ని రాష్ట్రపతి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు తెలిసింది. చైర్మన్, ముగ్గురు సభ్యుల రాజీనామాలపై ఇంకా గవర్నర్ ఏ విషయం తేల్చకపోవడంతో కొత్త చైర్మన్,సభ్యుల నియామకం వీలు కాదు కాబట్టి గవర్నర్ రాజీనామాలను ఆమోదించిన తర్వాతనే కొత్త చైర్మన్, సభ్యులను నియమించే అవకాశం ఉంది. ఆ తర్వాతనే పరీక్షల నిర్వహణ, నోటిఫికేషన్ల జారీపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

కొనసాగుతున్న ఇద్దరు సభ్యులు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో చైర్మన్‌తోపాటు ఐదుగురు సభ్యులు ఉ ండగా, అందులో ముగ్గురు సభ్యులు రాజీనామా చేశారు. మిగతా ఇద్దరు సభ్యులు తనోబ సుమిత్రా ఆనంద్, కోట్ల అరుణ కుమారిలు కమిషన్‌లోనే కొనసాగుతున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత చైర్మన్, ముగ్గురు సభ్యులు రాజీనామా చేసిన నేపథ్యంలో మిగిలిన ఇద్దరు సభ్యులు కమిషన్‌లోనే కొనసాగుతారా..? లేక మరికొద్ది రోజులు వేచిచూసి వీరు కూడా రాజీనామా చేస్తారా..? అనేది చర్చనీయాంశంగా మారింది.

క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు?

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సాధ్యమైనంత వరకు జనవరి మొదటి వారంలో టిఎస్‌పిఎస్‌సికి కొత్త చైర్మన్, సభ్యులను నియమించి, ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వవర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి ఒకటో తేదీన నుంచి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది. ఫిబ్రవరి ఒకటి నాటికి నోటిఫికేషన్లు వెలువడాలంటే కనీసం రెండు నెలల ముందు నుంచి కసరత్తు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో టిఎస్‌పిఎస్‌సి పాత చైర్మన్, సభ్యుల రాజీమానాలు ఆమోదం పొందిన వెంటనే పూర్తి స్థాయి కమిషన్ చేయాలని ఏర్పాటు ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాలలో విద్యార్థులు, యువతతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపై ప్రకటనలు చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వంపై ఉద్యోగార్థులు కోటి ఆశలు పెట్టుకున్నారు. తొలి ఏడాది కాలంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న నేపథ్యంలో ఉద్యోగ నియామకాల అంశాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ల విడుదలకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఖాళీగా ఉండే గ్రూప్ -1 ఉద్యోగ నియామకాలను వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీన, గ్రూప్ -2 నియామకాలు మొదటి విడత ఏప్రిల్ 1 నాటికి, రెండో దశ డిసెంబర్ 15 నాటికి భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అలాగే గ్రూప్- 3 నియామకాలు తొలి దశ జూన్ 1 నాటికి, రెండో దశ డిసెంబర్ 1 నాటికి, గ్రూప్ -4 ఉద్యోగాలు తొలి విడత జూన్ 1, రెండో దశ డిసెంబర్ 1 నాటికి భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది. ఈ ఉద్యోగాలన్నింటినీ పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్పెషల్ డిపార్టుమెంట్ నియామకాల మిషన్ ద్వారా భర్తీ చేస్తామని తెలిపింది. ఇంకా పోలీసు, మెడికల్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని తెలిపింది. దరఖాస్తుదారులు ఒక్క రూపాయి కూడా ఫీజు చెల్లించనవసరం లేదని స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

మెగా డిఎస్‌సికి ఏర్పాట్లు

రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భారీ స్థాయిలో భర్తీ చేసేందుకు కొత్త ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ముందు 5,089 టీచర్ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ నోటిఫిషన్ జారీ చేసి, అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించారు. ఖాళీల రోస్టర్ విధానాన్ని ప్రకటించారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నియామక ప్రక్రియ వాయిదా పడింది. ఎన్నికల కోడ్ కారణంగా వాయిదాపడిన డిఎస్‌సిని నిర్వహిస్తారా..? లేక కొత్త షెడ్యూల్ ఇస్తారా..? అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# అయోధ్యలో బాలరాముడి విగ్రహం

అయోధ్య,అయోధ్యలో బాలరాముని విగ్రహాన్ని ఎంపిక చేశారు. మూడు విగ్రహాల్లో 51 అంగుళాలు ఉన్న రాముని శ్యామవర్ణ విగ్రహాన్ని ఆలయ కమిటీ ఎంపికచేసింది. ఎంపిక చేసిన ఈ విగ్రహాన్ని అరుణ్ యోగిరాజ్, కే.ఎల్ భట్‌లు తయారు చేశారు. అయోధ్య రామ మందిరంలో ప్రతిష్టించే రాముని విగ్రహాన్ని ఎంపిక చేయడానికి శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర సమావేశంలో ఓటింగ్ జరిగింది. ప్రత్యేక శిల్పులు రూపొందించిన మూడు నమూనాల్లో ఒక విగ్రహాన్ని ఎంపిక చేశారు.ఇందులో బాలరాముని శ్యామవర్ణ విగ్రహం ఎక్కువ ఓట్లు పొందిన అత్యుత్తమ విగ్రహంగా నిలిచింది. ఈ విగ్రహాన్నే గర్భగుడిలో ప్రతిష్టించనున్నారు. ఓటింగ్‌లో బాలరాముని మూడు విగ్రహాలను సమర్పించారు. ఇందుకు 51 అంగుళాలు ఉన్న ఐదేళ్ల రాముని విగ్రహాలను శిల్పులు రూపొందించినట్లు ట్రస్ట్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. బాల రాముని దైవత్వం కళ్లకు కట్టినట్లు కనిపించే విగ్రహాన్ని ఎంపిక చేస్తామని ఆయన ఇప్పటికే చెప్పారు.ఏడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవం జనవరి 16న ప్రాయశ్చిత్త కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. ఈ వేడుకలో బాలరాముని విగ్రహం ఊరేగింపు ఉంటుంది. ఆచార స్నానాలు, పూజలు, అగ్ని ఆచారాలు వరుసగా ఉంటాయి. జనవరి 22న, ఉదయం పూజ తరువాత మధ్యాహ్నం పవిత్రమైన మృగశిర నక్షత్రాన బాల రాముడు మందిరంలో కొలువు దీరనున్నాడు.

# బిజెపి ఛాయలలోనే తెలుగు రాష్ట్రాల ప్రాంతీయ పార్టీలు

హైదరాబాద్,తెలంగాణ ఎన్నికలలో బిజెపి బిఆర్‌ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ బిజెపి హడావుడి మాత్రం తగ్గలేదు. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలు తెచ్చుకోవాలి హెూంమంత్రి అమిత్‌షా ఇటీవల దిశానిర్దేశం చేసివెళ్లారు. బిజెపిపై విమర్శలు తగ్గించి దగ్గరైనట్టు కనిపించడమే బిఆర్‌ఎస్ పరాజయానికి ఒక ముఖ్య కారణమని రాజకీయవర్గాలు గట్టిగా అంచనా వేస్తున్నాయి.అయినా తమ వైఖరి మార్చుకోకపోగా అయోధ్యపైనా హిందువుల పైన ట్వీట్లు చేయడం ద్వారా హిందూమతానికి దగ్గరగా వున్నామనే భావం కలిగించేందుకు ఆ పార్టీ నాయకులు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్‌పై రాజకీయ విమర్శలు ఒకటైతే హిందువులకు వ్యతిరేకత కాంగ్రెస్ డిఎన్‌ఎలోనే వుందని ఆ పారీ ఎంఎల్‌సి కవిత ఇటీవల చేసిన వ్యాఖ్య కోసం అద్దం పడుతుంది. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లోనైతేక వైసీపీ,ప్రతిపక్షాలుగా వున్న తెలుగుదేశం జనసేన పార్టీలు పొరబాటున కూడా బిజెపి మతరాజకీయాలనూ,నిరంకుశ పోకడలనూ ప్రస్తావించలేదు. ఆఖరుకు ప్రత్యేక హెూదా,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వంటి అంశాలలోనూ పూర్తి మౌనం పాటిస్తున్న పరిస్థితి. ఈ విధంగా ఎపిలో వలె పాలక ప్రతిపక్షాలు బిజెపికి అనుకూలంగా వుండటం దేశంలోని మరే రాష్ట్రంలోనూ చూడటం. తెలుగు రాష్ట్రాలలో బిజెపి పెద్ద శక్తి కాదుగనక దానిపై పోరాటం,విమర్శలు అవసరం లేదనేవాదన ఎంత తప్పో దీన్నిబట్టే తెలుస్తుంది.వామపక్షాలు మతతత్వ ప్రమాదం గురించి చెబితే ఏదో సిద్ధాంతపరంగా మాట్లాడటమే గాని ఇక్కడ వర్తించదని అపహాస్యం చేసేవారికి లోటు లేదు. అయితే మొన్న తెలంగాణ ఎన్నికల ఫలితాలు, ఎపితో సహా రెండు చోట్ల రాబోయే ఎన్నికల పోటీల తీరుతెన్నులు చూస్తే ఈ విధమైన వాదనలు ఎంత తప్పో స్పష్టమవుతాయి. తెలంగాణలో మరింత పాగా వేయడానికి ఒక వైపు, ఎపి టిడిపి జనసేనతో కలసి పోటీకి వ్యతిరేకంగా బిజెపి పాచికలు వేస్తున్నదనే వాస్తవం ఇప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. నిజానికి విశాఖలో యువగళం ముగింపు సభకు ముందు టిడిపి నాయకుడు లోకేశ్ ఇచ్చిన ఇంటర్వ్యూలలో బాహటంగానే బిజెపికి ఆహ్వానం పలికాడు.ఆ సభలో పవన్ కళ్యాణ్ బిజెపి ఆశీస్సులు కోరడం ద్వారా తమ వ్యూహాన్ని ఆవిష్కరిస్తాను.బిజెపికి తెలుగుదేశం తలుపులు తీస్తున్నాయని ఈ శీర్షికలో చాలాసార్లు చెప్పుకున్న విషయమే. కాకపోతే వైఎస్ షర్మిల ఎపిలో ప్రవేశించనుండటం దీనికి మరింత నాటకీయత తెచ్చిపెట్టింది.

ఎపి రాజకీయ పరిణామాలు

ఎపిలో అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు , సర్వ అభియాన్ ఉద్యోగులు ఇలా అన్ని తరగతులు పోరాడుతున్నప్పుడు ప్రభుత్వ స్పందన లేకపోగా అరెస్టులతో బెదిరింపులతో విరుచుకుపడుతున్నారు. పేదల సంక్షేమమే మా లక్ష్యమనే వారు ఈ అట్టడుగు వర్గాల శ్రామికుల న్యాయమైన కోర్కెల ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి సిద్ధం కావడం లేదు. వీటిపైపోరాడబోతే పౌరహక్కులు, రాజకీయ కార్యకలాపాలపై దాడులు సాగుతున్నాయి. సంక్షేమ పథకాల వరకూ మంచివైనా అభివృద్ధి, పాలనాపరమైన అసమర్థత,అవినీతి ఆరోపణలు, అప్పులు తీవ్ర ఉద్రిక్తతకు కారణమవుతున్నాయి.వైసీపీ టిడిపి జనసేన మధ్య అసహన రాజకీయాలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుతో పరాకాష్టకు చేరాయి. ఆయన బెయిలుపై విడుదలయ్యేసరికి ఎన్నికల వాతావరణం వచ్చేసింది గనక ఇప్పుడు అందరి దృష్టి అటే కేంద్రమైంది.చంద్రబాబు జైలులో వుండగానే టిడిపితో పొత్తును ప్రకటించాడు పవన్ కళ్యాణ్ ఎన్‌డిఎలో తన విమర్శలను జగన్ ప్రభుత్వం తొలగింపువరకే పరిమితం చేస్తున్నారు. ప్రస్తుతం మోడీని పున:ప్రతిష్టించడం కోసమే పనిచేస్తున్నాను. సనాతన ధర్మ ప్రవచనాలు తరచూ వినిపిస్తున్నాయి.మోడీకి నిరంతరం విధేయంగా వుండే జగన్ తన సర్కారుపై అసంతృప్తిని గుర్తించి అభ్యర్థుల భారీ మార్పుద్వారా గట్టెక్కాలనుకుంటున్నారు. సింహం సింగిల్‌గానే వస్తుందంటూ మీకు ఎవరితో రాజకీయంగా సంబంధం లేదన్నట్టు మాట్లాడుతున్నారు గాని ఆయన కూడా మోడీ విధానాలపై పల్లెత్తు మాట అనడం లేదు. ఇదే ఇప్పటి ఎన్నికల దృశ్యం. జగన్ ఢిల్లీ పర్యటనల్లో వినతులు తప్ప క్షేత్రస్థాయిలో రాజకీయ ఒత్తిడి రాష్ట్రం కోసం ఉమ్మడిగా ఉ ద్యమం చేయడం వంటి ఉదాహరణలే చూడండి. ఈ రెండు శిబిరాలు ఒకరికి వ్యతిరేకంగా ఒక కేంద్రానికి ఫిర్యాదు చేయడంలోనే పోటీ పడుతుంటారు. పరస్పర పోటీలో మోడీ అశీస్సుల కోసం పాకులాడుతుంటారు.2019 ఎన్నికలకు ఏడాది ముందు బిజెపితో ఎన్‌డిఎతో విడగొట్టుకుని విమర్శలతో చెలరేగిపోయిన చంద్రబాబు ఓటమి తర్వాత ఎన్నడూ బిజెపి ని పల్లెత్తు మాట అనడంలేదు. తాను మోడీ విజన్‌ను ఎన్నడూ విమర్శించలేదని కేవలం ప్రజల సెంటిమెంటు కోసమే ప్రత్యేక హెూదాపై విమర్శ చేశానని సంజాయిషీ ఇచ్చుకున్నారు. చంద్రబాబును జగన్ అరెస్టు చేయడం వెనక కేంద్రం ఆశీస్సులున్నాయని స్పష్టంగా తెలిసినా హెూంమంత్రి అమిత్ షాను ఆశ్రయించడానికే పాకులాడారు.ఆయన బహిరంగంగా మద్దతునివ్వకపోయినా బిజెపితో పొత్తు కలుపుకోవడానికే ప్రయత్నిస్తున్నారు.ఇప్పుడు ఆ ప్రయత్నాలు ఫలించినట్టు కూడా సంకేతాలు



అందిస్తామని టిడిపి నేతలు చెబుతున్న మాట.

తెలంగాణ ఎన్నికల తర్వాత..

తెలంగాణలో మొన్నటి ఎన్నికల్లో జనసేన పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుంది. టిడిపి పోటీ చేయకపోయినా తాను దానితో కలసి పోటీ పెట్టి దెబ్బతిన్న పవన్ కళ్యాణ్ కూడా ఎపిలో బిజెపి ఆశీస్సుల కోసమే ఆరాటపడ్డారు.మరోవైపు తెలంగాణలో వైఎస్‌ఆర్‌టిపి పెట్టిన షర్మిల కాంగ్రెస్‌తో కలసిపోవడానికి చర్చలు జరిగాయి. బిఆర్‌ఎస్ వ్యతిరేక ఓట్లు చీలిపోకూడదు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌తోనూ చర్చలు జరిపారు.అయితే తెలంగాణ కాంగ్రెస్‌అధ్యక్షుడు ఇప్పటి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమె రాకను స్వాగతించలేదు.ఆమె కూడా ఆయన నాయకత్వాన్ని బలపర్చలేదు. ఇలాంటి ప్రతిష్టంభన తర్వాత హఠాత్తుగా తాను అన్ని స్థానాల్లో పోటీ చేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు.మళ్లీ ఇంతలోనే తమ పార్టీ పోటీ చేయబోదని వెనక్కుతగ్గారు. కానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత కూడా తాను రేవంత్‌కి మద్దతు ఇవ్వలేదని స్పష్టంగా పేర్కొంది. అందుకు కాంగ్రెస్ నాయకత్వం కూడా షర్మిల పాత్రను ప్రస్తావించింది ఇంతవరకూ ఆమె వాటిపై స్పందించలేదు గాని ఖండించనూ లేదు. ఎపి కాంగ్రెస్ నాయకులు ఢిల్లీవెల్లి కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశమై చర్చలు జరిపిన తర్వాత దాదాపు ఇదే ధ్రువపరిచారు. అయితే ఆమె ఏ సమయంలో వస్తారు, అధ్యక్ష పదవి ఇస్తారా వంటివే ఇప్పుడు తేలవలసి వుంటుంది.షర్మిల ఎపిలో ప్రవేశించడం సిఎం జగన్‌కు ప్రతికూలపరిణామమైనా ఆమె ఆయనపై ఏ విధంగా పోరాడతారో చూడవలసిందే. ఇదే సమయంలో వైసీపీలో టికెట్ల దుమారం మొదలైంది. వైసీపీ వచ్చేవారిలో కొందరు ఆమె నాయకత్వంలో చేరేందుకు అంచనాలు ఉన్నాయి. జగన్ వ్యతిరేక ఓట్ల చీలికకు ఇది ఎంతోకొంత కారణమవుతుందని టిడిపి వ్యూహకర్తలు ఉన్నారు. అదెవరికి ఉపయోగమనే చర్చ కూడా నడుస్తోంది.

ఎవరి పాత్ర ఏమిటి?

బిజెపితోటిడిపి కలిసేట్టయితే సిపిఐ కూడా వారితో విడగొట్టుకోకతప్పదని పరిశీలకులు.తాము కాంగ్రెస్‌తో కలసి పోటీ జరిగిన మరో సందర్భంలో సిపిఐ నేత ఒకరు సూచనగా తెలిపారు. వామపక్షాలతో కలసి వెళతామని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు చెప్పారు. బిజెపితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిసే ఎవరితోనూ తమకు సంబంధం వుండబోదని సిపిఎం ఇప్పటికే స్పష్టంగా ప్రకటించింది, తమతో పొత్తుపై టిడిపి కావాలనే ఎక్కువగా చెబుతున్నదని,ఇంకా నిర్ణయం జరగలేదని బిజెపి నేతలు కొందరంటున్నారు. ఇంకా చాలా మార్పులు చూడవలసి ఉంటుందని జనసేన ఆఫీస్ బేరర్‌లో ఒకరు జోస్యం చెప్పారు. బిజెపి మాట ఏమైనా ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ చేయబోమని టిడిపి తేల్చి చెబుతున్నవిషయం.షర్మిల టిడిపి నేత లోకేశ్‌కు క్రిస్మస్ కానుక పంపడం, ప్రశాంత కిశోర్ చంద్రబాబును కలవడంపై మీడియా హైప్ ఎక్కువగా వచ్చింది తప్ప తమ విధానంలో మార్పు వుండదని వారంటున్నారు. ఈ లోగా సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీ అంటూ స్థాపించి ప్రత్యేక హెూదాను కీలక ఎజెండాగా ప్రకటించారు.మొదటి కార్యక్రమంలో వాజ్‌పేయి జయంతి జరిపారు! ఈ చిన్న పెద్ద విభిన్న రాజకీయ శక్తుల వైఖరి ఎలా వుండేది ఎన్నికల ప్రకటన తర్వాతనే స్పష్టమవుతుంది. తెలంగాణలో శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటికీ లోక్‌సభ పోటీ కాంగ్రెస్ బిజెపి బిఆర్‌ఎస్‌ల మధ్య తీవ్రంగానే వుండవచ్చు. వచ్చే ఎన్నికల్లో తమకు 330 స్థానాలు వస్తాయని చెబుతున్నా ఇండియా వేదిక పార్టీలు కలసి కట్టుగా విసురుతున్న నేపథ్యంలో దక్షిణాదిలో సీట్లు పెంచుకోవాలని వ్యూహాలు రచిస్తున్నది. ఈ పూర్వరంగంలో ఎపి తెలంగాణలలో ప్రాంతీయ పార్టీలు బిజెపి ఛాయల్లోనే కొనసాగడం రాష్ట్రాలకు ప్రజాస్వామ్యానికి కూడా నష్టం కలిగించే విషయం.తెలంగాణలో కాంగ్రెస్ కూడా బిజెపిపై రాజకీయ సైద్ధాంతిక పోరాటం పదును పెంచవలసి ఉంటుంది. అనేక రాష్ట్రాలలో ఆ పార్టీ తన స్థానిక ప్రత్యర్థులపై ఎక్కుపెట్టినంత గా బిజెపి మతతత్వంపై పోరాడాలని భావించడం లేదు. పెద్ద పార్టీగా లౌకిక శక్తుల ఐక్యత కోసం తగినంత కృషి చేయడమూ లేదు. మరో మూడు నాలుగు రోజుల్లో ఇండియాలో సర్దుబాట్లు పూర్తవుతున్నట్లు చెబుతున్న దృష్ట్యా ఏం జరుగుతుందో చూద్దాం.

# అంతా రామమయం..

అయోధ్య,జనవరి1: ప్రపంచ వ్యాప్తంగా 2023 ఏడాదికి గుడ్ బై చెప్పేసి.. కొత్త సంవత్సరం 2024లోకి అడుగుపెట్టింది. దేశ విదేశాల్లోని ప్రజలు భిన్నమైన శైలో కొత్త ఏడాదికి స్వాగతం చెబుతూ సందడి చేశారు. అయితే మన దేశంలో కొత్త సంవత్సరం జరుపుకునే వేడుకల్లో ఎక్కువగా శ్రీరాముడు సందడి చేశాడు. అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవ శుభ సమయం ఆసన్నమవుతున్న వేళ దేశం నలుమూల శ్రీరాముడు పై తమ భక్తిశ్రద్ధలను తెలియజేస్తూ అందంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆ సేతు హిమాచలం నుంచి కొత్త సంవత్సరం జరుపుకుంటున్న అందమైన చిత్రాలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి 2023కి వీడ్కోలు చెబుతూ .. కొత్త సంవత్సరానికి సంతోషంగా స్వాగతం పలికారు. జబల్పూర్‌లో సీతారాముల వేషధారణతో ఉన్న ఓ అందమైన చిత్రం అందరిని ఆకట్టుకుంటుంది. కొంతమంది కళాకారులు సీతాదేవి, రాముడు, లక్ష్మణుడు, హనుమంతుడి గెటప్‌లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కనిపించారు.జనవరి 22న అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించనున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నూతన సంవత్సర వేడుకల్లో కూడా ఎక్కడ చూసినా శ్రీరాముడి వైభవమే కనిపించింది. ప్రజలు తమ భావాలను.. శ్రీరాముడి మీద ఉన్న భక్తిని తమదైన రీతిలో వ్యక్తం చేశారు. ఒక భక్తుడు తన నుదుటిపై శ్రీరాముని నామాన్ని రాసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాడు. ఈ అందమైన చిత్రం నాగ్‌పూర్‌కు చెందినది గా తెలుస్తోంది. జనవరి 22న అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించనున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నూతన సంవత్సర వేడుకల్లో కూడా ఎక్కడ చూసినా శ్రీరాముడి వైభవమే కనిపించింది. ప్రజలు తమ భావాలను.. శ్రీరాముడి మీద ఉన్న భక్తిని తమదైన రీతిలో వ్యక్తం చేశారు. ఒక భక్తుడు తన నుదుటిపై శ్రీరాముని నామాన్ని రాసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాడు. ఈ అందమైన చిత్రం నాగ్‌పూర్ కు చెందినదిగా తెలుస్తోంది. ఎక్కువ మంది కొత్త సంవత్సరాన్ని దేవుడి సన్నిధిలో ప్రారంభించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 సాయంత్రం వారణాసిలో భక్తుల రద్దీ నెలకొంది. పరమశివుడు కొలువై ఉండే కాశీలో విశ్వనాథుడిని దర్శించుకోవడానికి భారీగా భక్తులు చేరుకున్నారు. ఎక్కువ మంది కొత్త సంవత్సరాన్ని దేవుడి సన్నిధిలో ప్రారంభించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 సాయంత్రం వారణాసిలో భక్తుల రద్దీ నెలకొంది. పరమశివుడు కొలువై ఉండే కాశీలో విశ్వనాథుడిని దర్శించుకోవడానికి భారీగా భక్తులు చేరుకున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా ఢిల్లీలోని గురుగ్రామ్ చాలా అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించారు. డిసెంబర్ 31 అర్ధ రాత్రి 2023కి వీడ్కోలు చెప్పడానికి.. 2024కి స్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఎక్కడ చూసినా అందమైన దృశ్యం కనుల విందు చేసింది. ప్రతిచోటా లైట్లు మెరిసాయి. ఎక్కడ చూసినా అందమైన దృశ్యం కనుల విందు చేసింది. ప్రతిచోటా లైట్లు మెరిసాయి. దేశంలో ఎక్కడ చూసినా న్యూ ఇయర్ సందడి నెలకొంది. హిమాచల్ ప్రదేశ్ లోని ముఖ్యం పట్టణం సిమ్లా లో కొందరు మహిళలు.. హిమాచల్ సంప్రదాయ దుస్తులు ధరించిన చేతుల్లో బెలూన్‌లను పట్టుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శ్రీ నగర్‌లోని ప్రజలు కూడా కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం చెప్పారు. భారీ సంఖ్యలో లాల్ చౌక్ దగ్గర ప్రజలు చేరుకున్నారు. ఎంతో సంతోషంగా కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఈ దృశ్యం అద్భుతమైనది. సిమ్లా కూడా 2024కి స్వాగతం భిన్నమైన రీతిలో పలికారు. న్యూ ఇయర్ సందర్భంగా, సిమ్లాలో భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. కొత్త సంవత్సరాన్ని చాలా ఉత్సాహంగా స్వాగతించారు. తూర్పు గోదావరి జిల్లా కడియం నర్సరీ రైతులు 2024 సంవత్సరం స్వాగతం చెబుతూ.. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మొక్కలతో ఈ అయోధ్య రామాలయాన్ని అద్భుతంగా రూపొందించారు.

# 300 స్థానాల్లో పోటీ!

న్యూఢిల్లీ, మరో మూడు నెలల్లో మొదలయ్యే సార్వత్రిక ఎన్నికల హడావుడి నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి. అధికార బీజేపీకి బలమైన సవాలు విసిరే దిశగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే మిత్రపక్షాలతో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసి.. ఈసారి ఎన్నికల్లో అధికారాన్ని సొంతం చేసుకోవాలని తపిస్తున్న కాంగ్రెస్ తాజాగా తాను పోటీ చేసే లోక్ సభ స్థానాలపై ఒక క్లారిటీ వచ్చింది. మొత్తం 543 ఎంపీ స్థానాల్లో తాను 300 స్థానాల్లో పోటీ చేస్తే బాగుంటుంది. దీనికి సంబంధించిన కసరత్తును పూర్తి చేసినట్లుగా చెబుతోంది. మిగిలిన 243 స్థానాలను మిత్రపక్షాలకు విడిచిపెట్టి.. తాను వారితో కలిసి పని చేయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ఉ న్నట్లు చెబుతున్నారు. తాము పోటీ చేయమని 243 స్థానాల్లో మిత్రులకు మద్దతు ఇవ్వడానికి ఆ పార్టీ చెబుతోంది. గుజరాత్.. హర్యానా.. హిమాచల్ ప్రదేశ్.. మధ్యప్రదేశ్.. రాజస్థాన్.. ఉత్తరాఖండ్.. ఛత్తీస్ గఢ్.. ఒడిశా.. ఆంధ్రప్రదేవ్.. కర్ణాటక.. అసోం రాష్ట్రాల్లో బీజేపీని.. ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలను ఒంటరిగా ఢీ కొనాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ఉ త్తరప్రదేశ్.. బిహార్.. మహారాష్ట్ర.. పశ్చిమబెంగాల్.. కేరళ.. తమిళనాడు.. జార?ండ్.. ఢిల్లీ.. పంజాబ్.. తెలంగాణలలో మిత్రపక్షాలతో పొత్తు పెట్టుకొని బీజేపీని ఇతర పార్టీలను ఢీ కొనాలన్న ఆలోచనలో ఆ పార్టీ ఉన్నట్లు చెబుతున్నారు. పంపకాలపై కసరత్తు కోసం ఆయా రాష్ట్రాల పార్టీ యూనిట్లతో చర్చించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చినట్లుగా సీట్లు చెబుతున్నారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 52 స్థానాల్లో మాత్రమే విజయం సాధించిన కాంగ్రెస్.. ఈసారి తాను పోటీ చేసే 300 స్థానాల్లో కనీసం సగం సీట్లలో అయినా గెలుస్తానన్న నమ్మకాన్ని కాంగ్రెస్ వ్యక్తం చేస్తోంది. అయితే.. ఆచరణలో ఎంతమేర వర్కువుట్ అవుతుందన్నది ప్రశ్నగా మారింది. గత సార్వత్రిక ఎన్నికల్లో 209 నియోజకవర్గాల్లో రెండోస్థానంలో నిలిచిన కాంగ్రెస్.. ఈ రెండు స్థానాలను కలిపితే 261 స్థానాలు అవతరించాయి. పార్టీ గెలిచే అవకాశం లేని సీట్లలో ఆయా రాష్ట్రాల్లో గత రెండు లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల ఆధారంగా తానుకానీ.. మిత్రపక్షానికి కానీ సీట్లుకేటాయించేలా చేస్తే మంచి ఫలితాన్ని సాధించొచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇండియాలోని మిత్రపక్షాలతో సీట్ల విషయంలో కూటమి పేచీలకు పోకుండా.. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించడం ద్వారా పరస్పర ప్రయోజనం పొందే వీలుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి.. మిత్రపక్షాలు ఎలా రియాక్ట్ అవుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు

విజయవాడ, భారత అంతరిక్ష సంస్థ ఇస్రో చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రోకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. తాజాగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. కాగా, పీఎస్ఎల్వీ-సీ58పై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందించారు. ఈ సందర్భంగా రాకెట్ విజయవంతంగా ప్రయోగించినందుకు అభినందనలు చెప్పారు. అమెరికా తర్వాత బ్లాక్ హోల్స్‌ను అధ్యయనం చేయడానికి అబ్జర్వేటరీ ఉపగ్రహాన్ని కలిగి ఉన్న రెండవ దేశంగా భారతదేశం

# సాంస్కృతిక కార్యక్రమాలతో అంగన్‌వాడీల నిరసనలు



విజయవాడ,అంగన్‌వాడీల సమ్మె 21వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నిరసనలు తెలిపారు. సిఎం జగన్ తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పలు రూపాల్లో నిరసన ప్రదర్శనలు చేసారు. పలు జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య వాగ్వివాదం నెలకొంది. కొన్ని చోట్ల అరెస్టులు కూడా జరిగాయి. విజయవాడలో ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీ లు మ్యూజికల్ చైర్స్ ఆడి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు నూతన సంవత్సరం అని చూడకుండా అంగన్వాడిలు సమ్మె శిబిరానికి చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు ఎఐటియుసి నాయకులు మాట్లాడారు. రెండు రోజులలో ప్రభుత్వం అంగన్వాడి సమస్యలపై స్పందించకుంటే కలెక్టరేట్లను ముట్టరిస్తామని వారు హెచ్చరించారు. గత 20 రోజులుగా అంగన్వాడీ అక్కా చెల్లెమ్మలు రోడ్లపై సమ్మెలు చేస్తుంటే కళ్ళులేని కబోది లాగా చెవులు లేని చెవిటివాడి లాగా నోరు ఉండి మాట్లాడలేని మూగవాడిలాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీల వైపు చూసి ఈ నూతన సంవత్సరంలో సరైన నిర్ణయం తీసుకుని అంగన్వాడీల సమస్యపై స్పందిస్తే భవిష్యత్తు ఉంటుందని లేదంటే రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీలు చేసే పోరాటాలకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,20,000 మంది అంగన్వాడీలు క్రిస్టమస్ పండగ నూతన సంవత్సర వేడుకలు చేసుకోకుండా ఇంట్లో కుటుంబాలను వదులుకొని పిల్లలను భర్తలను వదులుకొని రోడ్లపై అనేక రూపాలలో ఆందోళన చేస్తూ ప్రభుత్వం నిర్బంధకాండను గత 20 రోజులుగా ఎదుర్కొంటూ ఉద్యమం సాగిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటం ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అనేక రూపాలలో తమ మద్దతును తెలియజేస్తున్న కార్మిక సంఘాలు పార్టీలు ఉద్యోగ సంఘాలు లాయర్స్ అసోసియేషన్ లు ముందుకు వచ్చి అంగన్వాడీల సమ్మె కు మద్దతు తెలుపుతున్నారు. అధికార పార్టీ శాసనసభ్యులు గాని పార్లమెంటు సభ్యులు గాని స్థానిక కార్పొరేటర్లు గాని మహిళల గోడు పట్టడం లేదా వినిపించడం లేదా అని వారు ప్రశ్నించారు కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని అంగన్వాడీలు న్యాయం గా కోరుతున్న కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని గ్రాడ్యుటి 5 లక్షల ఇవ్వాలని టిఎ డిఎ బకాయి బిల్లులు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని నాయకులు తెలిపారు .

# మెట్రో,ఫార్మాసిటీలను రద్దుచేయం



హైదరాబాద్,మెట్రో పొడిగింపు, ఫార్మా సిటీలను రద్దు చేయమని, వాటిని స్ట్రీమ్‌లైన్ చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ రెండుకూడా గతంకన్నామిన్నగా ఉంటాయని అన్నారు. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్ ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో, ఫార్మాసిటీలను రద్దు చేయడం లేదని.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టుకి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరం తగ్గుంతుందని అన్నారు. బిహెచ్‌ఇఎల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్లు వస్తుందన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీస్ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టు కి వెళ్లే మెట్రోలైన్‌కి లింక్ చేస్తామన్నారు. మియాపూర్ నుంచి అవసరమైతే రామచంద్రపురం వరకు... అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్సిల్ డిస్టిక్ట్ వరకు పొడిగిస్తాం. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్‌పోర్టుకి మెట్రోకి వెళ్లేవారు దాదాపు ఉండరని చెప్పారు. తాము కొత్తగా ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ గత ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందని తెలిపారు. ఫార్మాసిటీని అంచలంచలుగా రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడి పరిశ్రమల్లో పనిచేసే వాళ్లకి అదే ప్రాంతాల్లో గృహనిర్మాణం కూడా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అక్కడి వాళు ఎవ్వరు కూడా హైదరాబాద్ వరకు రాకుండా అన్ని ఏర్పాట్లు ఉండేటట్లు క్లస్టర్లు ఉంటాయని చెప్పారు. గతంలోని సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తామన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన ప్రముఖ పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని.. స్కిల్స్ అదనంగా ఉంటాయని చెప్పారు. అక్కడ నుంచి బైటకి వెళ్లేవాళ్లకి క్యాంపస్‌లోనే ఎంపిక ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామని.. ఆయాదేశాలకు అవసరమైన మ్యాన్ పవర్‌ను ప్రభుత్వం ద్వారా అందిస్తామని చెప్పారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని చెప్పారు. యువతకు ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామని.. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని తెలిపారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జిలుగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. 3వ తేదీన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పదవులు ఇస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గర, బంధువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తానని చెప్పారు. పార్టీ కోసం పని చేసిన వారికీ పదవులు ఇస్తామన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్లకు కమిషనర్లను నియమించామని వారికీ అవసరమైన మ్యాన్‌పవర్‌ను వాళ్లే ఎంపిక చేసుకుంటారని చెప్పారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమిస్తానని వాళ్ల పరిధిలో అవసరమైన అధికార్లను నియమించుకుని యంత్రాంగం సక్రమంగా పనిచేసేటట్లు చూసుకోవాలని సూచించారు. అధికార్ల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేట్లు చూస్తామన్నారు. సంస్కరణలు తీసుకొచ్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఉండదన్నారు. జర్నలిస్టులకు సంబంధించి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని.. ఇప్పటి నుంచి వందరోజుల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కొత్త సంవత్సంలో రాజకీయ సవాళ్లు



విజయవాడ,2024 తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలకు పెద్ద పరీక్ష పెట్టబోతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇది మరింత టెన్షన్ పెట్టనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు ఓ పరీక్షగా చెప్పువచ్చు.కొత్త ఆశలతో మరింత మంచి జరగాలన్న ఆకాంక్షతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలకు కొత్త ఎలా ఉండబోతోందుందనే చర్చ సాగుతోంది. ఈ సంవత్సరం ఎన్నో విజయాలు సాధించాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోట్ల మంది ఆశిస్తున్నారు. సామాన్యులకు ఎన్ని ఆశలు ఆశయాలు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలకు మాత్రం 2024 మరిచిపోలేని సంవత్సరంగా మిగిలి పోనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారుతున్నాయి. అందుకే వ్యూహ ప్రతివ్యూహాలతో ఇప్పటికే రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. అధికారంలో ఉన్న వైఎన్ఆర్‌సీపీకి 2024 ఎన్నికలు సవాల్‌గా మారనున్నాయి.అన్నింటి కంటే ఇంకో పెద్ద సమస్య జగన్‌ను వెంటాడనుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. షర్మిల కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఏపీ పీసీసీ చీఫ్ అయితే మాత్రం జగన్ మరింత ఇరకాటంలో పడతారని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతానికి ఇది ప్రచారమే అయినా ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రాబోతోంది. సొంత సోదరి ప్రత్యర్థి పార్టీలో ఉంటూ విమర్శలు చేస్తుంటే జగన్ ఎలాంటి వ్యూహాన్ని అమలు చేస్తారనే ఆసక్తి అందరిలో ఉంది. వై నాట్ 175 అంటూ నినాదం ఇచ్చిన జగన్ ఈ ఎన్నికల్లో గట్టెక్కేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉంటూ సంక్షేమ జపం చేస్తున్న ఆ పార్టీ రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించాలని చూస్తోంది. 2023లోనే ఎన్నికల వ్యూహాన్ని అమలు చేసిన జగన్... దాన్ని మరింత స్పీడ్‌గా తీసుకెళ్లనున్నారు. కొత్త సంవత్సరవేళ మూడువేల రూపాయల పింఛన్ ఇస్తున్నారు. మాట తప్పడం లేదని.. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం... ఇంతకంటే సంక్షేమ పాలన ఎవరు ఇస్తారంటూ ప్రచారం చేపట్టింది. 2019 ఎన్నికల్లో 151 సీట్లలో విజయం సాధించిన వైఎస్ఆర్‌సీపీ ఈసారి 175కి 175 సీట్లలో విజయం సాధించి దేశ చరిత్రలోనే కొత్త చరిత్రను రాయాలని ఎ÷-లాన్స్ వేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న బలాబలాలను ఎప్పటికప్పుడు సర్వేల రూపంలో తెప్పించు కుంటున్న జగన్.. అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించారు. ప్రజల్లో వ్యతిరేకత ఉన్న వారిని మొహమాటం లేకుండా తప్పిస్తున్నారు. సీటు ఇవ్వలేమని చెప్పేస్తున్నారు. అధికారంలోకి వస్తే వేరే పదవులు ఇస్తామంటూ బుజ్జగిస్తున్నారు. ప్రస్తుతానికి గుంటూరు జిల్లాలో 11 మందిని మార్చి మొదటి విడత సంస్కరణకు శ్రీకారం చుట్టారు జగన్. ఇప్పుడు మరికొన్ని జిల్లాలపైవిస్తృతంగా కసరత్తు చేస్తున్నారు. 11 సీట్ల మార్పుతో వచ్చిన అసంతృప్తిని ఇంత వరకు పార్టీ పరిష్కరించలేదు. ఇప్పుడు మరికొందర్ని మార్చే స్తున్నారంటూ వస్తున్న ప్రచారంతో రోజురోజుకు అసంతృప్తులు పెరిగిపోతున్నారు. ఇదిపార్టీకి పెద్ద తల నొప్పిగా మారుతోంది. దీన్ని ఎలా ఎదుర్కొని అభ్యర్థులను గెలిపించుకుంటుందో పార్టీకి పెద్ద సవాల్. సంక్షేమమే ప్రధాన అజెండా అంటూ పాలిస్తున్న వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని అభివృద్ధి సంగతి, ఉద్యోగాలు, పరిశ్రమలు ఎక్కడా అంటూ ప్రతిపక్షం ప్రశ్నిస్తోంది. ఒకటో తేదీకి జీతాలు వేయండి మహాప్రభో అంటూ ప్రభుత్వ ఉద్యోగులు వేడుకుంటున్నారు. కొన్ని నెలల నుంచి జీతాలు రావడం లేదని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఇతర ఉద్యోగులు ధర్నాలు చేస్తున్నారు. రోడ్లు సరిగా లేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల టైంలో సమస్యలన్నీ చుట్టుముడుతున్నాయి. వీటిని పరిష్కరించుకొని ఎన్నికల నాటికి క్లియర్ చేసుకొని వెళ్లడం జగన్ ముందున్న మరో సవాల్. కూటమితో అతి పెద్ద సవాల్ కూడా ఎదుర్కొంటున్నారు జగన్. టీడీపీ జనసేన కూటమిగా ఏర్పడిన తర్వాత ఏపీలో రాజకీయం మరింత హాట్‌హాట్‌గా మారింది. ఈ రెండు పార్టీలు ఉమ్మడిగా ప్రజల ముందుకు వెళ్తున్నాయి. మొన్న వైజాగ్‌లో బహిరంగ సభ తప్ప వేరే కార్యక్రమం చేయలేదు. ఈ వారం నుంచి చంద్రబాబు, లోకేష్, పవన్ వేరువేరుగా ప్రజల్లోకి వెళ్లనున్నారు. ఉమ్మడి సమావేశాలు కూడా ఏర్పాటు చేయబోతున్నారు. అక్కడి నుంచి వచ్చే ప్రశ్నలు, రాజకీయ ఎత్తుగడలను ఎదుర్కొని ఎన్నికల వ్యూహాన్ని ఛేదించగలగడం అంత ఈజీకాదు.

# ఆధార్‌తోనే ఉపాధి హామీ వేతన చెల్లింపులు..

న్యూఢిల్లీ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులు ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆధార్ ఆధారిత(ఏబీపీఎస్) విధానంలో జరగనుంది. గత ఏడాది జనవరి 30 నుంచి ఈ విధానం తప్పనిసరి చేసినా, రాష్ట్ర ప్రభుత్వాలు తమ డాటా బేస్‌ను బలోపేతం చేసుకొనేందుకు అయిదుసార్లు పొడిగింపు ఇచ్చారు. ఈ కొత్త విధానం ప్రకారం ఉపాధి హామీ పథకం కూలీల జాబ్ కార్డు, ఖాతా ఆధార్‌తో అనుసంధానమై ఉండాలి. ఆధార్ సంఖ్యను ఆర్థిక చిరునామాగా ఈ విధానాన్ని ఉపయోగిస్తుంది.

దాంతోపాటు బ్యాంక్ ఖాతా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'మప్పర్'తో అనుసంధానమై ఉండాలి. ఏ విచారణకు ఈ ఫిర్యాదులుంటే వ్యక్తిగతంగా ఒక్కొక్క కేసును చర్చిస్తామని చెప్పింది.లిబ్ టెక్ ఇండియా సంస్థ లెక్కల ప్రకారం గత 21 నెలల్లో 7.6 కోట్ల జాబ్ కార్డులను సిస్టమ్ నుంచి తొలగించారు. కేంద్ర ప్రభుత్వ ప్రకారం ఈ ఏడాది జనవరి 1న 14.28 కోట్ల యాక్టివ్‌లు ఉండగా అందులో 13.48 కోట్ల మంది ఆధార్ సీడింగ్ జరిగింది. 12.90 కోట్ల మంది ఆధార్‌ను ధ్రువీకరించారు. సుమారు 12.49 కోట్ల వర్కర్లు ఏబీపీఎస్‌కు మారారు. ఇంకా 12.5 శాతం యాక్టీవ్ వర్కర్లు ఏబీపీఎస్‌లో వివరాలు నమోదు చేసుకోలేదు. ఉపాధి హామీ పథకంలో మొత్తం వర్కర్లు 25.89 కోట్లు ఉండగా వారిలో 17.37 కోట్ల మంది ఏబీపీఎస్‌కు మారారు. 32 శాతం వర్కర్లు ఏబీపీఎస్‌కు అర్హులైన కారు. ఏబీఎస్‌ను తప్పనిసరి చేయడం వల్ల పథకం నుంచి వర్కర్లను మినహాయించాల్సిన పరిస్థితులకు దారి తీస్తుందని ఈ పథకంపై పరిశోధన చేస్తున్న లావణ్య తమంగ్ అభిప్రాయపడ్డారు. అధికార యంత్రాంగం, మౌలిక సదుపాయాలు సిద్ధంగా లేనప్పుడు ప్రభుత్వం ఒక తప్పనిసరి చేస్తే ప్రజలు ఉపాధిని కోల్పోతున్నారని ఆమె అన్నారు.



సాంకేతికతను ఆయుధంగా వాడరాదు

ఆధార్ ఆధారిత వేతన చెల్లింపును తప్పనిసరి చేయడంపై కేంద్రంపై ప్రతిపక్ష పార్టీలు విరుచుకుపడ్డాయి. కోట్లాది నిరుపేదలు, అణగారిన వర్గాల వారు ప్రాథమిక(బేసిక్) ఆదాయాన్ని సంపాదించుకోకుండామినహాయించే క్రూరమైన కొత్త ఏడాది కాను దేశంలో ఇది అని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్. కేంద్ర ప్రభుత్వం డిజిటల్ హాజరు, డ్రోన్‌లతో పర్యవేక్షణ లాంటి సాంకేతికతను ఆయుధంగా వాడుకుంటున్నారని ఆయన చెప్పారు. దీన్ని మానుకోవాలని హితవు పలికారు. హామీ పథకానికి ఉపాధి ఉన్న ఇటీవల కాలంలో దాని బడ్జెట్‌లో కోతలు విధిస్తున్నారు. రూ.60 వేల బడ్జెట్ కేటాయించగా సవరించిన అంచనాలతో 33 శాతం కేటాయింపులు తగ్గించడంపై ఆందోళన వ్యక్తమైంది. ఈ నమోదు 2013 నుంచి కాగ్ ఆడిట్ చేయడం లేదు.

# అజహార్ మసూద్‌పై బాంబుదాడి?



లాహోర్, వరల్డ్ మోస్ట్ వాంటెండ్ ఉగ్రవాది మసూద్ అజహార్(55) మృతి చెందాడని ప్రచారం సాగుతోంది. ఉదయం గుర్తు తెలియని దుండగులు జరిపిన బాంబు దాడిలో మసూద్ చనిపోయినట్లు సమాచారం. 1999లో కాందహార్ విమాన హైజాక్ జరిగింది ఇతని విడుదల కోసమే. భారత పార్లమెంట్‌పై 2001లో జరిగిన దాడితో పాటు 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ దాడి, 2019 పుల్వామా దాడులకు కారణమైన జేషే మహమ్మద్ సంస్థను స్థాపించింది అజహారే. మహమద్ మసూద్ అజహార్ అల్వీ.. ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ స్థాపకుడు. సోమవారం ఉదయం భవల్‌పూర్ మసీదు నుంచి తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బాంబు విసిరినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మసూద్ అజహార్ మృతిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు పాక్‌లో గత కొంతకాలంగా ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థల నేతలు మిస్టరీ పరిస్థితుల్లో మృతి చెందుతున్న సంగతీ తెలిసిందే. పాక్ పంజాబ్ రాష్ట్రంలో ఓ విద్యావంతుల కుటుంబంలో పుట్టిన అజహార్.. కశ్మీర్ స్వేచ్ఛ పేరిట ఉగ్ర కార్యకలాపాలకు దిగాడు.బ్రిటన్‌కు జిహాదీని పరిచయం చేసింది ఇతనే. భారత్ ఇతన్ని అరెస్ట్ చేస్తే.. ఇతని విడుదల డిమాండ్‌తో ఏకంగా విమానం హైజాక్ చేశారు. కాందహార్ హైజాక్ ఘటనగా భారత్‌కు ఒక మాయని మచ్చగా మిగిలిపోయింది. జైల్లో ఉన్నప్పుడు అమెరికా దర్యాప్తు సంస్థలు.. ఇంటర్‌పోల్ సైతం ఇతన్ని గతంలో ప్రశ్నించాయి. 2019, మే 1వ తేదీన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇతన్ని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. 1994లో అజహార్ ఫేక్ ఐడీ మీద శ్రీనగర్‌కు చేరుకున్నాడు. అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొట్టే యత్నం చేయాలనుకున్నాడు. అయితే భారత భద్రత బలగాలు ఫిబ్రవరిలో అనంతనాగ్ జిల్లా ఖానాబల్ దగ్గర అజహార్‌ను అరెస్ట్ చేశాయి. అప్పటి నుంచి పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థలు అతన్ని బయటకు రప్పించే ప్రయత్నాలు చేస్తూ వచ్చాయి. చివరకు.. 1999 డిసెంబర్‌లో మసూద్ అజహార్ సానుభూతి పరులు ఇండియన్‌ఎయిర్‌లైన్స్ విమానం 814ను హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. ఆ సమయంలో కాందహార్ పాక్ ఐఎస్ఐ మద్దతుతో తాలిబన్ల ఆధీనంలో ఉండేది. అయితే ఈ కిడ్నాప్ వ్యవహారానికి అజహార్ సోదరుడు అబ్దుల్ రౌఫ్ అజహార్ నేతృత్వం వహించాడు. విమాన ప్రయాణికుల విడుదల కోసం జరిపిన దౌత్య పరమైన చర్చలు విఫలం కావడంతో.. అప్పటి భారత ప్రభుత్వం అజహార్‌ను విడుదల చేయాల్సి వచ్చింది. కోట్ భల్వాల్ జైలు నంచి అప్పటి పోలీస్ అధికారి శేష్ పాల్ వైద్ నేతృత్వంలో అజహార్ అప్పగింత జరిగింది. ఆ తర్వాత ఐఎస్ఐ సంరక్షణలోనే చాలా కాలం అజహార్ పాక్ అంతటా స్వేచ్ఛగా తిరుగుతూ బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించాడు. అయితే పాక్ మాత్రం అజహార్ తమ దగ్గర లేడంటూ బుకాయిస్తూ వచ్చింది. 1999 డిసెంబర్ 24న సుమారు 180 మంది ప్యాసింజర్లు, 11 మంది బృందంతో వెళ్తున్న ఎఐ-814 విమానాన్ని .. ఐదుగురు ఉగ్రవాదులు దారి మళ్లించి హైజాక్ చేశారు. అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా కాందహార్‌కు చేర్చారు. అక్కడ ఆ విమానం తాలిబన్ల నియంత్రణలోకి వెళ్లింది. ఈ హైజాక్ వ్యవహారంలో.. 25 ఏళ్ల భారత ప్రయాణికుడు రూపిన్ కట్యాల్‌ను పొట్టనబెట్టుకున్నారు హైజాకర్లు. చివరికి డిసెంబర్ 31న.. కరడుగట్టిన ఉగ్రవాది అజహార్‌ను భారత్ విడుదల చేయడంతో.. మిగతా ప్రయాణికులను అప్పగించారు.

# భారీగా పెరిగిన బియ్యం ధరలు..



హైదరాబాద్: నిన్నమొన్నటి వరకు వంటనూనెలు, కూరగాయల ధరలు సామాన్యులను భయపెడితే ఇప్పుడా జాబితాలోకి బియ్యం వచ్చి చేరాయి. గతంలో ఎన్నడూ లేనంతగా బియ్యం ధరలు పెరుగుతుండడం కలవరపెడుతున్నది. నిన్నమొన్నటి వరకు కిలో బియ్యం రూ. 45 నుంచి రూ.50 మధ్య లభించగా ఇప్పుడా ధర ఏకంగా రూ. 60కి పెరిగింది. కొంచెం మంచి రకాలైతే రూ. 70 వరకు చెల్లించుకోవాల్సి వస్తున్నది. ప్రజలు ఎక్కువగా వినియోగించే సన్న రకాలైన బీపీటీ, హెచ్‌ఎంటీ, సోనామసూరి ధరలు సగటున క్వింటాలుకు రూ.1000 నుంచి రూ. 1500 వరకు పెరిగాయి. నిరుడు క్వింటాలు రూ. 4,500 నుంచి రూ. 5 వేల మధ్య లభించగా ఇప్పుడు ఏకంగా రూ. 6,200 వరకు పెరిగింది. ఇందులో పాతబియ్యం అయితే రూ.7,500 వరకు పలుకుతున్నది. హెచ్‌ఎంటీ, బీపీటీ కొత్త రకం బియ్యం ధర గతంలో క్వింటాలుకు రూ. 3,300 నుంచి రూ. 3,500 వరకు ఉండగా ఇప్పుడది రూ. 4,500కు చేరింది. మొత్తంగా బియ్యం ధరలు సగటున రూ. 1000 పెరిగాయి.

తగ్గిన సన్నాల సాగు

బియ్యం ధరల పెరుగుదలకు ఆయా రాష్ట్రాల్లో వరిసాగు తగ్గడం కూడా ఒక కారణమని చెప్తున్నారు. నిజానికి ఈ వానకాలంలో దేశవ్యాప్తంగా వరిసాగు పెరిగినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వర్షాభావ పరిస్థితులకు తోడు, మరికొన్ని రాష్ట్రాల్లో వరదల కారణంగా భారీగా పంటనష్టం సంభవించింది. ఇది అంతిమంగా బియ్యం ధరపై ప్రభావం చూపిస్తున్నది. దీనికితోడు సన్నాల సాగు కూడా గణనీయంగా పడిపోయింది. ప్రతి ఏటా వానకాలంలో మొత్తం సాగులో 50 శాతం సన్నాలు ఉండగా, ఈసారి మాత్రం 30 శాతానికే పరిమితమైంది. తెలంగాణలో ఈ వానకాలంలో రికార్డుస్థాయిలో 65 లక్షల ఎకరాల్లో వరిసాగైంది. ఈ లెక్కన దాదాపు 1.40 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి కావాల్సి ఉండగా పౌరసరఫరాల సంస్థ కొనుగోలులో ఇది 45 లక్షల టన్నులకే పరిమితమైంది. గతంలో ఎంతోకొంత సన్నాలు వచ్చేవి. ఈ సీజన్‌లో మాత్రం కేజీ బియ్యం కూడా కొనుగోలు కేంద్రాలకు రాలేదు. బియ్యం ధరలు అమాంతం పెరగడంతో సామాన్యుల బడ్జెట్‌కు చిల్లు పడుతున్నది.

మరింత పెరిగే అవకాశం

బియ్యానికి ప్రస్తుతం ఉన్న డిమాండ్‌ను మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. హైదరాబాద్‌లో సాధారణ రకం బియ్యం 25 కిలోల బస్తా ధర రూ. 180 నుంచి రూ. 250 చొప్పున పెరిగింది. ఈ లెక్కన గతంలో రూ.1200 ఉన్న 25 కిలోల బస్తా ధర ప్రస్తుతం రూ. 1,350 వరకు ఉంది. ఫైన్ క్వాలిటీ బియ్యమైతే రూ. 1,650-1,800 మధ్య పలుకుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే మున్ముందు ధరలు మరింత పెరగక తప్పని పరిస్థితి నెలకొంటుందని వ్యాపారులు చెప్తున్నారు.

## వారు ఫ్రంట్ లైన్ కరోనా వారియర్స్

తిరుపతి, ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు తిరుపతి జిల్లా గూడూరులో సోమవారానికి నిరవధిక సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపీనాథ్ మాట్లాడుతూ కరోనా కాలంలో 'ఫ్రెండ్ లైన్ వారియర్స్' అని అభినందించి, పారిశుధ్య కార్మికులు చేసే పని, ఎవరూ చేయలేరని అభినందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత వారం రోజులుగా మున్సిపల్ కార్మికులు వారి సమస్యలు,డిమాండ్లపై, నిరవధిక సమ్మె చేస్తున్నా,

# మేడారంలో మహిళలకూ చార్జీ.. ప్రత్యేక బస్సుల్లో ఫ్రీ ఉత్తమాటే

హైదరాబాద్, మేడారం జాతరకు ఆర్టీసీ ప్రయాణికులకు చార్జీల మోత మోగనుంది. సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పూర్తిగా స్పెషల్ బస్సుల కోసం ప్రభుత్వం ఆర్టీసీ అధికారులను నడిపినట్లు తెలిసింది. మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణాన్ని దూరం చేసేందుకు వ్యూహం రచించింది. జనవరిలో సం క్రాంతి పండుగ, ఫిబ్రవరిలో సమ్మక్క-సారలమ్మ జాతల నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో లక్షలాది మంది ప్రయాణించే అవకాశం ఉంది. అదే జరిగితే నష్టం తప్పదనే భయం ప్రభుత్వంలో నెలకొంది. దీంతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో ప్రత్యేక బస్సులను నడిపించి చార్జీలు వసూలు చేయాల్సిన విద్యుత్‌ని జారీ చేసినట్లు తెలుస్తున్నది.

మహిళల ఉచిత ప్రయాణానికి ఎసరు

మహాలక్ష్మి ఎదురు పథకం అమలులో టీఎస్‌ఆర్టీసీ అధికారులకు రోజుకో కొత్త అనుభవం ఉంది. బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమం అమలుకు ముందు నిత్యం రూ.11 కోట్ల నుంచి రూ. 18 కోట్ల ఆదాయం వచ్చేది. ప్రస్తుతం బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంతో ఆక్యుపెన్సీ పెరిగింది, ఆదాయం భారీగా పడిపోయింది. రోజు సంస్థ రూ.7 కోట్ల నుంచి రూ.9 కోట్లకు పడిపోయింది.ప్రభుత్వం ఇవ్వని చెప్తున్న రీయింబర్స్‌మెంట్ చెల్లించే వరకూ ఈ భారాన్ని ఆర్టీసీ భరించాల్సి ఉంది. ఈ అవసరాల సమక్క-సారలమ్మ జాతర లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే ఆర్టీసీ నిండా మునిగే ప్రమాదమున్నది. ఈ నేపథ్యంలో మహిళల ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం చెక్ పెట్టే దిశగా బస్సు అడుగులు వేస్తోంది. పల్లెవెలుగు, ఆర్టీసీ బస్సులను తగ్గించి పూర్తి స్థాయిలో స్పెషల్ బస్సులను నడిపించాలని ఆర్టీసీని ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే రవాణాశాఖ మంత్రి ఆర్టీసీ అధికారులతో చర్చించినట్లు తెలిసింది. స్పెషల్‌లో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదని ఇప్పటికే ప్రకటించిన




బస్సు ప్రజల నుంచి వ్యతిరేకత ఉండదని తెలుస్తున్నది. ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళ ఉచిత ప్రయాణాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పొరుగు వాహనాల బస్సులపై

మహాలక్ష్మి పథకంతో టీఎస్‌ఆర్టీసీ బస్సులు కిటకిటలాడుతున్నాయి.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక స్టేషన్ల బస్సులపై ఈ ప్రభావం కనిపిస్తోంది. తెలంగాణకు వచ్చివెళ్లే ఆయా రాష్ట్రాల బస్సుల్లో సీట్ల నిష్పత్తి (ఓఆర్)లో తగ్గుదల కనిపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో టీఎస్‌ఆర్టీసీ సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లోనూ ప్రయాణికులు తగ్గారు. హైదరాబాద్ నుంచి ఏపీ, కర్ణాటక నమూనాలకు వెళ్లే టీఎస్‌ఆర్‌టీసీ బస్సుల్లో రాష్ట్ర చిరునామా గుర్తింపు కార్డులు ఉన్న మహిళలు రాష్ట్ర సరిహద్దుల వరకు ఫ్రీగా నిర్వహించారు.. అక్కడి నుంచి చార్జీలు చెల్లిస్తున్నారు. దీంతో ఆయా వాహనాల బస్సుల్లో సరఫరా వారి సంఖ్య తగ్గిందని అక్కడి అధికారులు తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com